పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

బొడ్రాయి ఉత్సవాలు ప్రారంభం

గార్ల, మార్చి 25: మండలంలోని గోపాలపురం గ్రామంలో సోమవారం బొడ్రాయి, జీవ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం కనుల పండువగా ప్రారంభమైంది. సోమవారం విగ్రహాల ఊరేగింపు, హోమా లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దనియాకుల రామారావు, సావిటి వీరయ్య, తెల్లబోయిన వెంకటరమణ, ఇమ్మడి గోవింద్, బొజ్జ ఉపేందర్, శ్రీ నివాస రావు, మహేశ్, వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

దంతాలపల్లి, మార్చి 25 : మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన యువకులు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన యువకులు 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను సోమవారం ఆయన కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కారు పోతులు అనీల్, మోహన్‌రావు, చిల్లా మధు, కోట నరేశ్, కోట యాకయ్య, గుండె రామనర్సయ్య పాల్గొన్నారు.

కుమ్మరికుంట్లలో బాధితుడి కుటుంబానికి బియ్యం అందిస్తున్న యువకులు

నిర్వహణ అస్తవ్యస్తం

- గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఇబ్బందికర పరిస్థితులు
- పరీక్షల వేళ పాఠశాలలకు ఉపాధ్యాయుల డుమ్మా
- లోపించిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- విద్యార్థులతోనే మరుగుదొడ్లు కడిగిస్తున్నవైనం
- అధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రుల ఆవేదన

ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాలలో పరీక్షల వేళ ఇష్టారాజ్యంగా తిరుగుతున్న విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 25 : జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఒక పక్క పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతుండగా, విద్యార్థులకు ధైర్యం చెప్పాల్సిన ఉపాధ్యాయులు పాఠశాలలకు డుమ్మా కొడుతున్నారు.

ఇంకొందరు సమయ పాలన పాటించకుండా, విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పరీక్షల వేళ ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు క్రమశిక్షణతో చదవడం లేదని, ఈ ప్రభావం ఫలితాలపై పడుతుందని పేరెంట్స్ ఆవేదన చెందుతున్నారు. పాఠశాలల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, విద్యార్థులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. మహబూబాబాద్ పట్టణంలో బాలికల ఆశ్రమ పాఠశాల, జమాండ్లపల్లిలోని ముత్యాలమ్మ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల పరిసరాలు అపరిశుభ్రంగా, పత్తిపాక రోడ్‌లో ఉన్న బాలుర ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లను విద్యార్థులతోనే క్లీన్ చేయిస్తున్నారని పేరెంట్స్ చెబుతున్నారు. హెడ్‌మాస్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదని ఆవేదన చెందుతున్నారు. జిల్లా, మండల అధికారులు నిత్యం గిరిజన ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షించకపోవడం వల్లే పరిస్థితి ఇలా తయారైందని అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోకపోతే విద్యార్థుల భవిష్యత్, వారి ప్రవర్తన అగమ్యగోచరంగా మారుతుందని పేరెంట్స్ ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై పాఠశాల హెచ్ఎంను వివరణ కోరగా.. విద్యార్థులను క్రమశిక్షణతో చదివించేందుకు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

పత్తిపాక రోడ్ పాఠశాలలో విద్యార్థులతో మరుగుదొడ్లు కడిగిస్తున్న ఉపాధ్యాయుడు

ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కలశ పూజ

మహబూబాబాద్ రూరల్, మార్చి 25 : అనంతాద్రి జగన్నాథ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం 108 కలశాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ దంపతులు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతాద్రి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ నూకల రామచంద్రారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి చక్రధరాచార్యులు, శ్రవణ్, కుమారాచార్యులు, విజయ్ పాల్గొన్నారు.

శివాలయం అభివృద్ధికి విరాళం

గూడూరు, మార్చి 25 : గూడూరు మండల కేంద్రంలోని శివాలయం అభివృద్ధికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికాలో ఉంటున్న యువకుడు విరాళం అందజేశారు. మండలంలోని అయోధ్యపురం గ్రామానికి చెందిన బీరవెల్లి సోదరుడు వేణుగోపాల్‌రెడ్డి కొడుకు తరుణ్‌కుమార్‌రెడ్డి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. శివాలయ పునరుద్ధరణ పనుల కోసం పలువురు భక్తులు విరాళాలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో తరుణ్‌రెడ్డి రూ.లక్షా116ను ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగారెడ్డి, తులసీరాం, సాగర్, శివ, యుగేంధర్ పాల్గొన్నారు.

దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్

ఇంట్లో చోరీ

రూ.60 వేల నగదు, 6 తులాల బంగారం అపహరణ

మహబూబాబాద్ రూరల్, మార్చి 25 : మహబూబాబాద్ పట్టణంలో సోమవారం ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన ఎనబోతుల శ్రావణ్ సొంత పని నిమిత్తం ఆదివారం హనుమకొండకు వెళ్లాడు. సోమవారం ఇంటి వెనుకాల ఉన్న వారు ఇచ్చిన సమాచారం మేరకు శ్రావణ్ ఇంటికి వచ్చి చూసే సరికి రూ.60 వేల నగదు, 6 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు శ్రావణ్ తెలిపాడు.

రంగ్ బర్‌సే..

మహబూబాబాద్ రూరల్: పట్టణంలో ఉపాధ్యాయులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

అంబరాన్నంటిన హోలీ వేడుకలు

- జిల్లాలో ఆనందంగా గడిపిన ప్రజలు
- పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా సోమవారం హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగుల వానలో తడిసిముద్దయ్యారు. హ్యాపీ హోలీ అంటూ యువత తెల్లవారుజాము నుంచే పండుగ సంబురాల్లో మునిగితేలింది. ఒకరిఒకరు రంగులు చల్లుకుంటూ ఎంజాయ్ చేశారు. జిల్లా అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని సరదాగా గడిపారు. మహబూబాబాద్ పట్టణంలోని కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ట్రైనింగ్ ఐపీఎస్ చేతన్ పండరి, డీఎఫ్‌వో విశాల్, ఏఎస్పీ చెన్నయ్యతో కలిసి పలువురు ఎస్సైలు, సీఐలు, అధికారులు హోలీ ఆడారు. రంగులు చల్లుకొని ఎంజాయ్ చేశారు. ఆహ్లాదకర వాతావరణంలో ప్రజలు హోలీ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఉపాధ్యాయులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణ శివారులోని హైమా గార్డెన్ వెల్ఫేర్ సొసైటీలో జరిగిన హోలీ వేడుకల్లో కాలనీవాసులతో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ పట్టణంలో హోలీ ఆడుతున్న మహిళలు

కురవి: రంగులు చల్లుకుంటున్న ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు

మహబూబాబాద్ పట్టణంలోని కలెక్టరేట్ హోలీ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అధికారులు

డోర్నకల్ : చిలుకోడు గ్రామంలో హోలీ సంబురాల్లో పాల్గొన్న మహిళలు, యువత

నర్సింహులపేటలో రంగులు చల్లుకుంటున్న యువకులు

దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో హోలీ ఆడుతున్న చిన్నారులు

చిన్నగూడూరు మండల కేంద్రంలో హోలీ ఆడుతున్న మహిళలు



నెల్లికుదురులో హోలీ సంబురాల్లో పాల్గొన్న ఎస్సై క్రాంతి కిరణ్

గూడూరులో హోలీ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

గంగారంలో హోలీ సంబురాల్లో యువత

తొర్రూరులో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

తొర్రూరులో హోలీ ఆడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి

కలెక్టరేట్‌లో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న అధికారులు

ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు నేటితో గడువు ముగింపు

హనుమకొండ చౌరస్తా, మార్చి 25 : షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల 100 మంది అభ్యర్థులకు రెండు నెలలు ఇచ్చే ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు ఈ నెల 26తో గడువు ముగుస్తుందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి నిర్మల, ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ సంచాలకులు కే జగన్మోహన్ తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి జూన్ 2 వరకు ఉచిత వసతి, భోజనంతో కూడిన శిక్షణ ఇస్తామని, tsstudycircle.co.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, డైట్ లేదా బీఎడ్ ఉత్తీర్ణులై ఉండాలని కోరారు.

కారు-బైక్ ఢీ.. వ్యక్తి మృతి

కాజీపేట, మార్చి 25 : నిట్ సమీపంలో బైక్‌ను కారు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, తిరుమలపురం గ్రామానికి చెందిన గోపగాని సురేందర్ (36) నగరంలోని భీమారంలో కుటుంబంతో నివాసముంటున్నారు. సురేందర్ ఉదయం రాపిడోలో, సాయంత్రం స్విగ్గీలో పార్ట్ టైం జాబ్ చేస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి సురేందర్ తన బైక్‌పై నిట్ ఏటీఎం వద్ద యూటర్న్ తీసుకుంటున్నాడు. హనుమకొండ నుంచి కాజీపేటకు వెళ్తున్న కారు వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టగా, సురేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో సురేందర్‌ను దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందినట్లు తెలిపారు. భార్య స్పజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని చెప్పారు.

ఎంజీఎం దవాఖానలో వ్యక్తి అదృశ్యం

పోచమ్మమైదాన్, మార్చి 25 : వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న ఒక వ్యక్తి అదృశ్యమయ్యాడు. మట్టెవాడ పోలీసుల కథనం ప్రకారం.. గీసుకొండ మండలానికి చెందిన బాదావత్ రాజు (48) అనారోగ్యంతో ఎంజీఎం దవాఖానలో చేరి, చికిత్స పొందుతున్నాడు. ఆదివారం సాయంత్రం బయటికి వెళ్లివస్తానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో రాజు కుమారుడు బాదావత్ గణేశ్ ఫిర్యాదు మేరకు మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. రాజు ఆచూకీ తెలిసినవారు 871268 5005కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

గోవులను అక్రమంగా తరలించొద్దు

నయీంనగర్, మార్చి 25 : అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై దేవేందర్ హెచ్చరించారు. కేయూసీ పోలీసు స్టేషన్ పరిధిలోని కోమటిపల్లి టోల్‌ప్లాజా నుంచి డీసీఎంలో అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు సమాచారం వచ్చింది. బీట్ వెంటనే అక్కడికి చేరుకుని గోవులను తరలిస్తున్న రవి, రచ్చయ్య, సాయి కుమార్‌పై కేసు నమోదు చేసి, 20గోవులను ముప్పారం సమీపంలోని బృందావన్ గోశాలను తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కోడిగుడ్లను నేలపాలు చేయవద్దు

పాలకుర్తి, మార్చి25 : హోలీ పండుగ సందర్భంగా మండలంలోని చెన్నూరులో సోమవారం స్థానికులు వినూత్నరీతిలో కోడిగుడ్లపై ప్రదర్శన ఇచ్చారు. గ్రామానికి చెందిన బాలబోయిన నరేశ్ కోడిగుడ్డు కొట్టుకునే సంప్రదాయాన్ని ఆరికట్టాలనే ఉద్దేశంతో అవగాహన కల్పించారు. స్నేహితులకు ఉడికించిన కోడిగుడ్డును తినిపించారు. కోడిగుడ్డు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుందన్నారు. హోలీ పండుగ సందర్భంగా కోడిగుడ్లను అనవసరంగా వినియోగించొద్దని, వాటిని నేలపాలు చేయకూడదన్నారు. కోడిగుడ్లు కొట్టాలనుకునే వారు తమ మిత్రులకు ఉడికించిన వాటిని తినిపించాలని సూచించారు.

బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా అరూరి రమేశ్

వరంగల్, మార్చి 25 : బీజేపీ అధిష్టానం వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను అరూరి రమేశ్‌కు కేటాయించింది. కేంద్ర నాయకత్వం విడుదల చేసిన 5వ జాబితాలో అరూరి పేరును ప్రకటించింది. ఆయన గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు, 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. బీజేపీలో చేరిన ఆయన ప్రస్తుత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్నారు.

'సప్తవర్ణ' రుద్రేశ్వరుడు

హనుమకొండ చౌరస్తా, మార్చి 25 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి సోమవారం సందర్భంగా రుద్రాభిషేకాలు, అర్చనాది కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రేశ్వరుడి మోదుగుపూల రసంతో తయారు చేసిన రంగులతో అలంకరించారు. హోలీ సందర్భంగా వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు.

'సప్తవర్ణ' అలంకరణలో వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.

NTW-321500

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565